# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

గురువారం,జనవరి,29,2026

పేజీలు : 8


## మచ్చబొల్లారంలో కార్మికులకు ఈ--శ్రమ్, లేబర్ ఇన్సూరెన్స్ కార్డులపై అవగాహన

అల్వాల్, జనవరి 28 (ప్రజాదర్బార్): అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారంలో సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో కార్మికులకు ఈ--శ్రమ్, లేబర్ ఇన్సూరెన్స్ కార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్?ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ, ఈ నెల 30న మచ్చబొల్లారం మార్కెట్?లో సూర్య టెంట్ హౌస్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు దరఖాస్తుల నమోదు జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని స్థానిక కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్ నాయకులు ఢిల్లీ పరమేష్, రాజేష్, సంతోష్, మహేష్?తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో 40కోట్ల విలువైన భూములకు ఎసరు

- స్థానిక మాజి ప్రజాప్రతినిధి అండదండలతో కబ్జాకు యత్నం
- ఒకే సర్వే నెంబర్ లో రెండు నివేదికలు ఇచ్చిన రెవిన్యూ అధికారులు
- పక్క సర్వేనెంబర్ల మాటున వక్ఫ్‌భూమిని లో రిజిస్ట్రేషన్
- గత తహశీల్దార్,ప్రస్తుత డిప్యూటీ తహసీల్దార్ నిర్వాకం



మేడిపల్లి, జనవరి 27(ప్రజా దర్బార్) : బోడుప్పల్ పరిధిలోని సర్వే నెంబర్ 69 లో 2 ఎకరాలుసుమారు రూ.40 కోట్ల పలికే వక్ఫ్ బోర్డు భూమిని స్థానిక మాజి ప్రజాప్రతినిధి అండతో ఓ బిల్డర్,మరికొందరు కుమ్మక్కై దానిలో లేఅవుట్ చేసి ప్లాట్లుగా మార్చారు.గత మూడు నెలల క్రితం నిర్మాణాలు కూడా షురూ చేశారు.ఎలాంటి పర్మిషన్లు లేకుండా నిర్మాణాలకు పూనుకున్నారు.అయితే ఈ స్థలం వక్ఫ్ బోర్డుకు చెందినదని ఫిర్యాదులు వెళ్లడంతో సదరు బోర్డునుంచి కొందరు ఎంక్రోచ్ చేస్తున్నట్టు వక్ఫ్ ఉన్నతాధికారులు నిర్ధారించారు. అయినప్పటికీ స్థానిక ప్రభుత్వ అధికారులు తప్పుడు నివేదికలు రూపొందించి ఈ మొత్తం భూ బాగోతానికి కారణమైనట్టుగా తెలుస్తోంది. అక్రమార్కులతో కుమ్మక్కైన ఓ ఇద్దరు అధికారులు ఏకంగా నిషేధిత స్థలాలకు ఎండార్స్ చేయడం పట్ల ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే నెంబర్ 69లో గల వక్ఫ్ భూముల్లో 2022లో కొందరు నిర్మాణాలు చేపట్టబోగా పలువురి నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో అప్పటి రెవెన్యూ సర్వేయర్.. ఆ 36 ప్లాట్లు వక్ఫ్ భూమిలో ఉన్నట్టుగా రిపోర్టు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ఇదే స్థలానికి 2025లో మరో రిపోర్టు రూపొందించారు. సర్వే నెంబర్ 58 పరిధిలో ఈ భూములున్నట్టుగా చూపెడుతూ అక్రమార్కులకు రిజిస్ట్రేషన్ మార్గం సుగమం చేశారు. నిజానికి 58 సర్వే నెంబర్ పరిధిలో నిర్మాణాలన్నీ ఎప్పుడో పూర్తయ్యాయి. కానీ ఈ రెండెకరాల భూమిని 58 సర్వే నెంబర్‌లో ఉన్నట్టు కాగితాలపై పెట్టడం గమనార్హం. పక్క సర్వే నెంబర్ మాటున కోట్ల రూపాయల విలువైన భూమిని కాజేసేందుకు పెద్దకుట్రకే తెరలేపినట్టు ఈ రిపోర్టులు ధ్రువీకరిస్తున్నాయి. గతంలో మేడిపల్లి తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసిన సర్వేయర్.. బోడుప్పల్ పరిధిలోని కొన్ని భూములను నిషేధిత జాబితాలో ఉన్నట్టు రిపోర్టు ఇచ్చారు. ప్రస్తుత సర్వేయర్, గతంలో ఇదేచోట పనిచేసి బదిలీపై వెళ్లిన తహశీల్దార్, ప్రస్తుత డిప్యూటీ తహశీల్దార్ మాత్రం ఓ బిల్డర్, మరికొందరితో కుమ్మక్కై సంబంధం లేని సర్వే నెంబర్ల సాకుతో వారికి రిజిస్ట్రేషన్ చేసేలా చక్కబెడుతున్నారు. తప్పుడు ధ్రువపత్రాలు స ష్టించి కోట్ల రూపాయల భూమికి ఎసరు పెట్టారు. సంబంధం లేని సర్వే నెంబర్లు, వక్ఫ్ బోర్డు నుంచి పొందని ఎనఓసీ, నిషేధిత జాబితాలో ఉన్నా యథేచ్ఛగా నిర్మాణాలు, సర్వేయర్లు మారగానే మారిపోతున్న రిపోర్టులు.. వంటి పరిణామాలు చూస్తుంటే ఇంకా ఎందెందరి హస్తాలున్నాయోనన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. వక్ఫ్ భూమిలో పాగా వేయాలనుకుంటున్న సదరు బిల్డర్, మరికొందరి ఆగడాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.




వక్ఫ్ భూములపై సమగ్ర విచారణ జరుపాలి: గందె విశ్వేశ్వర్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోడుప్పల్ సర్కిల్ లోని కొందరు నాయకులు అధికారులను మభ్యపెట్టి వక్ఫ్ లొసగులను అసరా చేసుకొని కొల్లగొడుతున్నారు.వక్ఫ్ భూములపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరుపాలి

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా సాగాలి:జిల్లా కలెక్టర్

నిర్మల్, జనవరి 28(ప్రజాదర్బార్, ప్రతినిధి) రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్, జిల్లా పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు నామినేషన్ దాఖలు ప్రక్రియపై ఎటువంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్ సిబ్బంది నివృత్తి చేయాలని తెలిపారు.అనంతరం నామినేషన్ స్వీకరణ కేంద్రాలు పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ, నామినేషన్ దాఖలు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన అన్ని ఫారములు, రిజిస్టర్ లను జాగ్రత్తగా పూరించాలి అని తెలిపారు. అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు నామినేషన్ల స్వీకరణకు సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు అందజేస్తూ ఉండాలని చెప్పారు.అనంతరం జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ, నామినేషన్ వేసేవారికి సహాయపడాలని అన్నారు. తగినన్ని కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. నామినేషన్లు స్వీకరించే అధికారులతో మాట్లా డుతూ, ఎక్కడకూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ప్రతిరోజు అవసరమైన పోలీసు బందోబస్తు కల్పించాలని తెలిపారు.ఈ నామినేషన్ కేంద్రం తనిఖీలో ఆర్డీఓ రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 'వైష్ణవ జన తో' తెలుగు వెర్షన్‌ను 'గాంధీ మార్గం'ను నాటక రూపంలో ప్రదర్శించిన సీబీసీ

## స్వచ్ఛతా పక్వాడా, అమరవీరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో 'గాంధీ మార్గం' కార్యక్రమాన్ని నిర్వహించిన సీబీసీ





హైదరాబాద్. స్వచ్ఛతా పక్వాడా, అమరవీరుల దినోత్సవం, వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను పురస్కరించుకుని, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), తిరుమలగిరి లోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సహకారంతో బుధవారం రోజున గాంధీ మార్గం అనే కార్యక్రమం ద్వారా 'వైష్ణవ జన తో' భజనను నాటక రూపంలో ప్రదర్శించింది. ప్రదర్శన అనంతరం పెద్ద ఎత్తున విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. మహాత్మాగాంధీ ఆశయ స్ఫూర్తితో విలువలతో కూడిన జీవన విధానాన్ని ప్రోత్సహించటం దీని లక్ష్యం. ఈ కార్యక్రమంలో సీబీసీ సీనియర్ అకౌంట్స్ అధికారిణి మంగళ, ఇతర అధికారులు మరియు సిబ్బందితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 5, 2026 వరకు హైదరాబాద్?లోని వివిధ పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాల్లో ఇటువంటి కార్యక్రమాలను సీబీసీ నిర్వహించనుంది.

# యువతలో ఐక్యతను పెంపొందించడమే ఎన్ సిసి లక్ష్యం

నర్సంపేట (ప్రజాదర్బార్)28 జనవరి :ఐక్యత మరియు క్రమశిక్షణ ఎన్సిసి ప్రధాన లక్ష్యమని, దేశవ్యాప్తంగా యువతలో ఐక్యతను పెంపొందించడం మరియు వారికి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సాహస స్ఫూర్తిని నేర్పించడం, నిస్వార్థ సేవను పెంపొందించడం, దేశానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉండేలా ప్రేరేపించడమే ఎన్సీసీ ప్రధాన ఉద్దేశ్యాలని 10(టీ) వరంగల్, బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామ్ మధురై పేర్కొన్నారు. ఏ సర్టిఫికెట్ కొరకు విజ్ డమ్ హైస్కూల్ లో పరీక్షలు నిర్వహించగా డివిజన్లోని వివిధ పాఠశాలకు చెందిన 220 మంది క్యాడేట్లు హాజరయ్యారు. వీరందరికీ 10 (టీ) బెటాలియన్, వరంగల్ వారి ఆధ్వర్యంలో డ్రిల్ మరియు రాత పరీక్షలు నిర్వహించినట్లు ఎన్సిసి సిఈఓ తెలిపారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విజ్ డమ్ హైస్కూల్ కు చెందిన ఎన్సిసి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ కు సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి కల్పిస్తూ ఎన్సిసి సీఈవో



బ్యాడ్జిని అందజేశారు. క్రమశిక్షణ, అంకిత భావంతో ఉన్నత స్థానానికి చేరిన ప్రశాంత్ కుమార్ ను పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ నాజీయా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తాన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ ఇన్చార్జి హారిక, పీఈటి లు రియాజ్, రాజేష్, మధు, పృద్వి, భద్రయ్య, ఇలియాస్, వీరభద్రయ్య, రాము, రాజేంద్రప్రసాద్, శివరాజ్, రఘుపతి రెడ్డి, రమ్య, ఫర్జాన, రవీందర్, స్వామి, యాస్మిన్, వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, నవీన్, భాస్కరాచారి, రాజు, సుమన్ లతో పాటు హవాల్దార్ సందీప్ పవార్, హవాల్దార్ గణేష్, హవాల్దార్ శర్మ నారాయణ దూబే, వివిధ ప్రాంతాలకు చెందిన ఎన్సిసి ఏఎన్ఓ లు పాల్గొన్నారు.

# జిల్లా మున్సిపల్ ఎన్నికల పరిశీలకులుగా కోర్ర లక్ష్మి, సునయన చౌహాన్

మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్,జనవరి28(ప్రజాదర్బార్): మున్సిపాలిటిలు,మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించ నున్నందున ఎన్నికల సాధారణ పరిశీలకులుగా కొర్ర లక్ష్మి ఐఎఎస్, వ్యయ పరిశీలకులుగా సునయన చౌహాన్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి ఆలియాబాదు మున్సిపాలిటిలోని పోలింగ్ బూతులను పరిశీలించి కావలసిన మౌలిక సదుపాయాలను, రేలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏర్పాటు చేయనున్న జిల్లా



పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అంతకు ముందు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్రలక్ష్మిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పూల మొక్క అందంచి ఆహ్వానం పలికారు.

# నూతన అధికారులను కలిసిన కార్పొరేటర్



అల్వాల్, జనవరి 28 (ప్రజాదర్బార్): అల్వాల్ సర్కిల్?కు నూతనంగా వచ్చిన ఇంజినీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) వెంకటేశ్వర్లును, అలాగే సాలిడ్ వెస్ట్ మేనేజ్?మెంట్ (ఎస్?డబ్ల్యూఎం) డిప్యూటీ ఇంజినీర్ (డీఈ) సత్యనారాయణను మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కలిశారు. ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్?లో బాధ్యతలు స్వీకరించినందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేసి, డివిజన్ సమగ్ర అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. అధికారులను శాలువాలతో సత్కరించి, పరస్పర సహకారం, సదభిప్రాయంతో కొత్త ఆరంభానికి ప్రతీకగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డిఈ ప్రశాంతి, ఏఈ రవలి, ప్రభాకర్ ఎస్?ఎస్, వర్క్ ఇన్?స్పెక్టర్లు అఫ్రోజ్, మహిందర్, శ్రీశైలం యాదవ్, చౌదరి, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

# మమత మెడికల్ కళాశాలకు నేత్ర , అవయవ దానం.

ప్రజా దర్బార్ చింతకాని జనవరి 28...చింతకాని మండల ఈనాడు రిపోర్టర్ చావా అరుణ్ కుమార్ గారి మామగారైన బొల్లేపల్లి ఆదినారాయణ (85) ఖమ్మం నగరం బురహాన్?పురంలో ఈరోజు ఉదయం గుండెపోటుతో కన్నుమూయడం అత్యంత విషాదకరం. వారి మరణ వార్త కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు,పరిచయస్తులను తీవ్రంగా కలచివేసింది. మరణానంతరం కూడా మానవ సేవే మాధవ సేవే లక్ష్యంగా, బొల్లేపల్లి ఆదినారాయణ కుటుంబ సభ్యులు ఆదినారాయణ కళ్లను ఖమ్మం నేత్ర నిధికి దానం చేయడం అలాగే వారి పార్థివ దేహాన్ని మమతా కళాశాల వైద్య విద్యార్థుల విద్యా ప్రయోజనార్థం అందజేయడం అభినందనీయం, ఆదర్శప్రాయమైన నిర్ణయం. ఈ మహోన్నత సేవ ద్వారా ఇరువురికి కంటి(చూపు) వెలుగు కలిగించడంతో పాటు, మమత వైద్య కళాశాల విద్యార్థులకు విజ్ఞానం అందనుంది. బొల్లేపల్లి ఆదినారాయణ గారు ధన్యజీవి. వారి ఆత్మకు శాంతి చేకూరాలి.



## స్కాన్ ఐరన్ కంపెనీలో అగ్నిప్రమాదం

# కొందుర్గులో దట్టమైన పొగతో అల్లకల్లోలం

### పొలాల్లో పనులు నిలిపివేసిన రైతులు-మూగజీవాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం



కొందుర్గు జనవరి 28(ప్రజాదర్బార్):-కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న స్కాన్ ఐరన్ కంపెనీ ప్రాంగణంలో నిల్వ ఉంచిన భారీ పరిమాణంలో ప్లాస్టిక్ సామాగ్రి అకస్మాత్తుగా దగ్ధమైంది. ఈ అగ్నిప్రమాదంతో పరిసర ప్రాంతాలన్నీ దట్టమైన నల్లటి పొగతో కమ్ముకుని, స్థానిక ప్రజలు, రైతులు, మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కంపెనీ నుంచి ఎగసిన నల్లటి పొగ గ్రామాల వైపు విస్తరించడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పొగ ప్రభావంతో సమీపంలోని వ్యవసాయ పొలాల్లో పనిచేస్తున్న రైతులు తమ పనులను అర్ధాంతరంగా నిలిపివేయాల్సి వచ్చింది. కొంతసేపు ఆ ప్రాంతం మొత్తం పొగమయం కావడంతో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడిన పరిస్థితి నెలకొంది. అగ్నిప్రమాదం కారణంగా కంపెనీ పరిసర ప్రాంతాల్లో మేత మేస్తున్న ఆవులు, మేకలు, గొర్రెలు వంటి మూగజీవాలు వక్కిరిబిక్కిరి అవుతూ అస్వస్థతకు గురయ్యాయని రైతులు తెలిపారు. కొన్ని చోట్ల కాలుష్యంతో ప్రభావితమైన చెట్ల ఆకులు, గడ్డి తిన్న మూగజీవాలు కువ్వకూలిన సంఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు వాపోయారు. అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగకపోయినా, మూగజీవాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడిందని పేర్కొన్నారు. స్థానికుల కథనం ప్రకారం, స్కాన్ ఐరన్ కంపెనీలో ఇలాంటి ఘటనలు కొత్తవి కావని, గతంలోనూ పలుమార్లు ప్లాస్టిక్ దగ్ధం కావడం వల్ల కాలుష్యం ఏర్పడిన ఘటనలు జరిగాయని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరిగిన ప్రతిసారి కాలుష్య నియంత్రణ అధికారులు హడావుడిగా వచ్చి వెళ్లడమే తప్ప, కంపెనీ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీలో సరైన భద్రతా చర్యలు పాటించకపోవడం, అగ్నిమాపక ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్లక్ష్యంగా నిల్వ చేయడం వల్లనే భారీగా పొగ వ్యాపిస్తోందని తెలిపారు. ఈ ఘటనపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపి, బాధ్యులైన కంపెనీ యాజమాన్యంపై కాలుష్య నియంత్రణ బోర్డు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. అదే విధంగా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కంపెనీపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## మొయినాబాద్‌లో స్కూల్ బస్సు బోల్తా



చేవెళ్ల, జనవరి 28 (ప్రజాదర్బార్): మొయినాబాద్ మృగవాణి పార్క్ సమీపంలో శుక్రవారం ఉదయం స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. బండ్లగూడకు చెందిన ప్రైవేట్ స్కూల్ బస్సుగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ వైపు వస్తున్న సమయంలో బస్సు అదుపు తప్పి బోల్తా పడినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థుల పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు.

# నేటి నుండి తాటిపెల్లి గ్రామం లో శ్రీ వెంకటేశ్వర స్వామి 42వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### --నాలుగు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహణ--భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు--చివరి రోజు రథోత్సవం కు అన్ని ఏర్పాట్లు

జగిత్యాల, జనవరి 28,(ప్రజాదర్బార్)జగిత్యాల రూరల్ మండలం లోని తాటిపెల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు 2026 జనవరి 29 గురువారం నుండి 2026 ఫిబ్రవరి01 మాఘ శుద్ధ పౌర్ణమి ఆదివారం వరకు జరుగుతాయి అని ఆలయ ఉత్సవ కమిటీ వారు తెలిపారు ఈ ఉత్సవాలు ఐక్యతకు, ఆధ్యాత్మిక భావనకు ప్రతీకగా ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఆలయ ఉత్సవ కమిటీ చే అన్ని ఏర్పాట్లు చేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ 1984సంవత్సరం నుండి కీర్తి శేషులు బోనగిరి శివనాగయ్య వారి వంశీకుల భూదాతల వారి ఆధ్వర్యంలో మరియు భక్తుల సహాయ సహకారంతో నిరంతరంగా జరుగుతున్న ఈ 42 సంవత్సరాలు గా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నాము అలాగే ఈ సంవత్సరం బ్రహ్మోత్సవలలో భాగంగా మొదటి రోజు అయిన 2026 జనవరి 29 న ఉదయం10 గంటలకు ధ్వజారోహన కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభంచుకొని 30 జనవరి శుక్రవారం రెండవ రోజున స్వామివారి విగ్రహాలను పుర విధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి ఉదయం 10 గం 15 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం వైభవంగా జరుపబడును అలాగే మూడవ రోజు శనివారం మహిళల చే ఉదయం 9 గం కుంకుమ పూజ నిర్వహన. చివరి రోజు అయిన 2026 ఫిబ్రవరి 01ఆదివారం మాఘశుద్ధ పౌర్ణమి రోజున ఉదయం సుదర్శన హోమం, గోపాల కాలువలు,దీపోత్సవం, మధ్యాహ్నం విచ్చేసినటు వంటి భక్తులకు మహా ప్రసాదంగా అన్న ప్రసాద వితరణ , సాయంత్రం రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించబడును ఈ రథోత్సవం అనంతరం ఈ 42 బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి అని ఆలయ కమిటీ వారి తెలియ చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని కమిటీ వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు బొలిశెట్టి గంగారెడ్డి సర్పంచ్,వంగరి మాధురి ఉపసర్పంచ్, మ్యాకల నరేష్,బోనగిరి దివ్య,చెప్యాల రాజకుమార్ ,మంగళ లక్ష్మీ, భైక శెట్టి రామన్న, బక్కశెట్టి సౌమ్య,ఆకుల లత, నీరేటి వెంకటేష్,భూస నర్సారెడ్డి,చెప్యాల ప్రత్యుషా, బొలిశెట్టి రాజేష్, నీరేటి గంగారెడ్డి, ఆలయ అర్చకులు పండితులు ఏటూరి ఆంజనేయాచారి,యాజిత్ ఆచార్యులు తదితరులు పాలుగొన్నారు



## విద్యార్థులకు ధ్యానం పట్ల అవగాహన.

కోదాడ,జనవరి28(ప్రజాదర్బార్):కోదాడ పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ధ్యానం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫైడ్ యోగ, ధ్యానం గైడ్ మాస్టర్ పాటి మహేందర్ రెడ్డి విద్యార్థులకు ధ్యానం జానం చేసే పద్ధతి, కలిగే ఉపయోగాలను తెలియజేసినారు. శ్వాస మీద ధ్యాస ఉంచడమే ధ్యానం అని,ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత కలుగుతుంది శారీరక వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది, మనసు పట్ల మనిషికి నియంత్రణ ఏర్పడుతుంది, మనసుకు ఇచ్చే శిక్షణ ధ్యానం అని తెలిపినారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ధ్యానం చేయడం ద్వారా చదివిన విషయాలు జ్ఞాపకశక్తి పెరుగుతుంది, పరీక్షల సమయంలో కొద్ది సమయం మెడిటేషన్ చేయడం ద్వారా ఒత్తిడి తగ్గుతుంది, జ్ఞాపక శక్తితో పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ధ్యానం తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు వీర బ్రహ్మచారి ,వేణుకుమార్, బడుగుల సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ బందోబస్తు పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల్ జనవరి 28 ( ప్రజా దర్బార్) మద్దూరు: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచించారు నామినేషన్ కేంద్రాల వద్ద (164 ) బి ఎన్ ఎస్ ఎస్ ( 144) సెక్షన్ అమల్లో ఉ ంటదని 2000 మీటర్ల పరిధిలో గుంపులు గుంపులుగా ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ఒక్కరూ లేదా ఇద్దరు ప్రతిపాదలకే అనుమతి ఉందని తెలిపారు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ర్యాలీలు వాహనాల మైక్ వినియోగానికి ముందస్తుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరని సూచించారు ఎన్నికల్లో శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చరలు తీసుకుంటామని హెచ్చరించారు.



జిల్లాలో. స్వేచ్ఛ యుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఇంతకుముందు గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని అదేవిధంగా మున్సిపల్ ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కోరారు ఎస్పీ తో పాటు.మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ఎస్ బి ఎస్ ఐ నరేష్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మున్సిపల్ సిబ్బంది అధికారులు స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## --రంగారెడ్డి జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమఅవార్డు అందుకున్న షాబాద్ తహసిల్దార్.

## --షాబాద్ మండల తహసిల్దార్ అన్వర్ కు బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ ఘన సన్మానం.

షాబాద్ జనవరి 28 (ప్రజాదర్బార్) రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తహసిల్దార్ ఎండి అన్వర్ ఉత్తమ అవార్డుకు ఎంపికైన సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ప్రత్యేకంగా తహసిల్దార్ఎం.డి అన్వర్?ను కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, న్యాయసమన్వం, ప్రజా సమస్యలపై తక్షణ స్పందన వంటి లక్షణాలతో తహసిల్దార్ మండల ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని నాయకులు పేర్కొన్నారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారం, పేదల సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన చొరవ అభినందనీయమని అన్నారు. తహసిల్దార్ విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం ఆయన సేవల ప్రత్యేకతగా కొనియాడారు. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ, "ప్రజల నమ్మకాన్ని



గెలుచుకుంటూ నిజాయితీగా పనిచేసే అధికారులకు ఇలాంటి గుర్తింపులు రావడం ఎంతో ఆనందకరం. ఎండి. అన్వర్ లాంటి అధికారులు పరిపాలనకు ఆదర్శంగా నిలుస్తారు" అని అన్నారు. తహసిల్దార్ ఎండి. అన్వర్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ గౌరవానికి సహకరించిన ప్రజలకు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి, పద్మా రెడ్డి, విట్టలయ్య, అబ్బాస్?తో పాటు పలువురు బీసీ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఎండి. అన్వర్?కు నాయకులు ఆకాంక్షలు తెలిపారు.

# మేడిపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

## - ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి- కారు అతి వేగమే ప్రమాదానికి కారణం

మేడిపల్లి,జనవరి28(ప్రజాదర్బార్) : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ హైవేపై బుధవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. మేడిపల్లి పోలీసులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లాకు చెందిన 8 మంది విద్యార్థులు హైదరాబాద్లో లోని ఓ ప్రయివేట్ కాలేజీలో బీటెక్ చదు వుతున్నారు. మౌలాలీలోని స్నేహితుడి ఇంటి వద్ద జరిగిన శుభాకార్యానికి నిఖిల్ (22) కారులో బయలుదేరారు.ఫంక్షన్ పూర్తయ్యాక తిరుగు ప్రయాణం లో పోచారం సద్భవన టౌన్ షిప్ లో ఉంటున్న స్నేహితులను దింపుటకు వెళ్తుండగా మేడిపల్లిలోని ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నెంబర్ 97 వద్ద








కారు అదుపుతప్పి వేగంగా పిల్లర్ ను ఢీకొంది.ఈ ప్రమాదంలో నిఖిల్ (22), వరుణ్ (23)లు అక్కడిక క్కడే మృతి చెందగా, వెంకట్(23), రాకేష్(22)లకు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో నలుగురు విద్యార్థులు అభినవ్(22), యశ్వంత్ రెడ్డి(22), సాత్విక్(23), హర్షవర్ధన్(22) లు స్వల్ప గాయాలతో బయటపడ్డా రు.గాయపడ్డ వారు ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## జంతు సంక్షేమ వారోత్సవాల అవగాహన సదస్సు



బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ జనవరి 28:మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమ వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం జరిగిన అవగాహన సదస్సులో జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జంతువులు, మనుషుల మధ్య సమన్వయం, జంతువులు, కుక్కలు గాయపర్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాంటీ రాబిస్ టీకాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. రాజ్యాంగంలో మానవులతో పాటు జంతువులకు కూడా కొన్ని హక్కులు కల్పించబడ్డాయని గుర్తుచేశారు. వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు బాలకృష్ణ, రాజేందర్, జాతీయ మానవ జంతు హక్కుల సంస్థ ప్రతినిధి టి.గోవిందరెడ్డి, గణేష్, కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి

కమాన్ పూర్: రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించినప్పుడు మంచి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. కమాన్ పూర్ మండలంలో గల పెంచికలపేట గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు వంట క్షేత్రాలను సందర్శించడం జరిగింది ఇట్టి సందర్శనలో వరిలో ఆకునల్లి ఉధృతిని గమనించడం జరిగింది, ఆకు నల్లి ఆశించిన వరి పైరు గమనించినట్లయితే ఆకులపై ముదురు గోధుమ నుండి పసుపు రంగులోకి పౌడర్ చల్లిన విధంగా మచ్చలు ఏర్పడతాయి. దీనిఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఆకులు పండు వారి పత్ర హరితాన్ని కోల్పోయి పైరు పసుపు నుండి ముదురు గోధుమ రంగులోకి మారుతుంది, ఇట్టి ఆకునల్లి ఆశించిన పైరును గమనించిన ట్లయితే ఆకులపై నల్లి పురుగులు చాలా చిన్నవిగా కదులుతూ కనిపిస్తా యి,దీని నివారణకు గాను రైతు సోదరులు ఒబెరాన్ వంటి మందులను 1ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పైరుపై పిచికారి చేయాలి. అదేవిధంగాకాండం కుళ్ళు గమనించడం జరిగింది. దీని నివారణగాను హెక్సా కొనజల్ 2ఎంఎల్ఒక లీటర్ నీటికి కలుపు కొని పిచికారి చేయాలి ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బి సతీష్ చంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఏ ఆర్ ఎస్ కూనారం, డాక్టర్ ఈ రజినీకాంత్ శాస్త్రవేత్త అగ్రనమి,

# జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో లోక్ దళ్ పార్టీ బరిలో ఉంటుంది

## : రాష్ట్రీయ లోక్దాల పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరా బీరప్ప

చౌటుప్పల్ జనవరి 28 (ప్రజా దర్బార్ )యాదాద్రి భువనగిరి జిల్లాలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలలో పోటీ చేస్తామని రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌర బీరప్ప తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో రాష్ట్రీయ లోక దళ్ పార్టీ సభ్యులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు తమతో సంప్రదింపులు జరుపుతున్నారని, అంతేగాకుండా జిల్లాలో తమ ఉనికిని చాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ సాధికారత కల్పించడం తమ పార్టీ ప్రధాన అజెండా అని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు అయిన నేపథ్యంలో అన్ని మున్సిపాలిటీలలో అభ్యర్థులను బరిలోకి దింపాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. టికెట్ల కోసం పార్టీ నాయకులకు, ఆశావాహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. దరఖాస్తుల స్వీకరణకై ఇప్పటికే జిల్లా స్థాయి నేతలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, రెండు రోజులలో చేసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, చేయాలనుకునే ఆసక్తి ఉన్న అభ్యర్థులు పూర్తి వివరాలను 9542632975




నెంబర్ కు వాట్సాప్ చేయాలని సూచించారు. అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అభ్యర్థులను అధికారికంగా ప్రకటిస్తామని గౌర బీరప్ప తెలిపారు.

# వక్ఫ్ బోర్డు ఆదాయానికి భారీ గండి..

## - బోడుప్పల్ కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ కమిటీపై తీవ్ర ఆరోపణలు.

మేడిపల్లి,జనవరి28(ప్రజా దర్బార్) : బోడుప్పల్?లోని సర్వే నెం.150 యందు గల మస్జీద్ ఈ కుతుబ్షాహీ అలంగీర్ కు సంబంధించిన వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ మస్జీద్ కమిటీపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్ ఇస్మాయిల్,కోశాధికారి మహమ్మద్ అసిఫ్ అలీ వక్ఫ్ బోర్డు నిధులను తమ వ్యక్తిగత అవసరాలకు మళ్లించారని స్థానిక ముస్లింలు ఆరోపిస్తున్నారు.కమిటీ ఏర్పడిన సంవత్సరం నుండి నుంచి మస్జీద్కు వచ్చే చందాలు, డొనేషన్లు మస్జీద్ ఖాతాలో కాకుండా కమిటీ సభ్యుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి మళ్లుతున్నాయని తెలుస్తోంది. ఇప్పటివరకు సుమారు పది నుంచి పదిహేను లక్షల రూపాయల వరకు నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయమై ముస్లింలు ప్రశ్నించగా, కమిటీ సభ్యులు సరైన వివరాలు వెల్లడించకుండా, దొంకాతిరుగుడు సమాధానాలు చెబుతూ ప్రశ్నలు అడిగిన ముస్లింలు






భయ భ్రాంతులకు గురిచేస్తూ వివరాలు కావాలంటే లేటర్ రాసి పాన్ కార్డు, ఆధార్ కార్డు సమర్పించాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.అదేవిధంగా, మస్జీద్ ముందు ప్రాంతంలో వక్ఫ్ బోర్డు లేదా మున్సిపల్ అనుమతులు లేకుండానే అనేక దుకాణాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఆ దుకాణాల నుంచి వసూలు చేస్తున్న అద్దెను ఫోన్?పే, గూగుల్?పే వంటి ఆన్?లైన్ చెల్లింపుల ద్వారా నేరుగా ప్రెసిడెంట్, కోశాధికారి వ్యక్తిగత ఖాతాల్లోకి మళ్లిస్తున్నారని ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అద్దె ఆలస్యంగా చెల్లిస్తే దుకాణదారులను బెదిరింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని ముస్లింలు డిమాండ్ చేస్తున్నారు.

# మాడుగుల పల్లి లో దారుణం భర్తను చంపిన భార్య

మాడుగుల పల్లి (ప్రజా దర్బార్) జనవరి 28: తన వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను అతి కిరాతకంగా హతమార్చిన ఘటన మాడుగులపల్లి మండలం సిత్య తండా గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. సానికులు తెలిపిన వివరాల పరంగా నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం సిత్య తండా గ్రామానికి చెందిన రమావత్ రవి లక్ష్మీ దంపతులు, రవి వేములపల్లి మండలంలోని సల్కునూరు గ్రామంలోని ాాాజూ లో విధులు నిర్వర్తిస్తూ ఉండేవాడు భార్య లక్ష్మీ ఇంటి వద్దనే ఉండేది అయితే గత కొద్ది రోజులుగా భార్య వ్యవహార శైలిలో మార్పులు గమనించిన భర్త ఆమెను భర్త రవి మందలించాడు గత సంవత్సరం క్రితం ప్రియుడితో కలిసి ఉండడం చూసినా ర వి ఆమెను మందలించారన్నారు. అయినా భార్య లక్ష్మీ మారకపోవడంతో తరచూ వీరిద్దరి కాపురంలో వివాహేతర సంబంధ గొడవలు జరుగుతుండేవి అన్నారు అయితే భార్యలక్ష్మి తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను ఎలాగైనా తొలగించు కోవాలని ప్రియుడితో పన్నాగం పన్నింది తన ప్లాన్ ప్రకారం భర్త రవిని బుధవారం అతి కిరాతకంగా చంపింది అనంతరం పోలీసుల వద్దకు వెళ్లి నేరం ఒప్పుకొని లొంగిపోయిందినీ అన్నారు గ్రామస్తులు వచ్చి చూసేసరికి రవి ముక్కులో నుండి రక్తం కారి చనిపోయి ఉన్నాడు ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ దారుణ ఘటనతో ఒకసారిగా తండాలో విషాదఛాయలు ఆలుముకున్నాయి ఈ ఘటనతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా లక్ష్మీ ప్రియుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది




# ఉత్తమ ఉద్యోగికి సహోద్యోగుల అభినందనలు



జగిత్యాల, జనవరి 28, (ప్రజాదర్బార్)జగిత్యాల జిల్లాలోని ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న అరుముళ్ల కావ్యశ్రీ ప్రతిభ కు గుర్తింపు గా 2026 జనవరి 26 ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా తను పనిచేస్తున్న డిపార్ట్మెంట్ లో ఉత్తమ ఉద్యోగి అవార్డు ను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా తాను పనిచేస్తున్న డిపార్ట్ మెంట్ లోని సహా ఉద్యోగులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగి అనేది అసాధారణ ప్రదర్శన, నిబద్ధత, డిపార్ట్ మెంట్లోని అన్ని శాఖ వృద్ధికి దోహదపడిన ఉద్యోగులను గుర్తించి సత్కరించే ఒక అధికారిక కార్యక్రమం.ఇది ఉద్యోగుల ఉత్సాహాన్ని పెంచడంతో పాటు, ప్రతిభను గౌరవించడం ద్వారా కార్యాలయంలో సానుకూల పని సంస్కృతిని ప్రోత్సహిస్తుంది అని అన్నారు.తదుపరి అరుముళ్ల కావ్యశ్రీ మాట్లాడుతూ నాకు ఇంతటి గౌరవం వచ్చింది అంటే మీ అభిమానం అని అన్నారు.మీరు నాతో నా వెంబడి ఉండి డిపార్ట్మెంట్ లో అందరం కలిసి సేవ చేస్తున్నందు వల్లే ఈ రోజు ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నాను అని అన్నారు.

# ప్రజాభవన్ వద్ద కాంగ్రెస్ అగ్రనేతలకు ఘన స్వాగతం

ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సీ, ప్రతినిధి:కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ముంజంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ అగ్రనేతలకు తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ వద్ద ఘన స్వాగతం లభించింది.ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు. లకుస్వాగతం పలికిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతలకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలతో సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బండారి రమేష్, ఒగ్గు దామోదర్, వివిధ విభాగాల ప్రతినిధులు, మహిళా నేతలు పాల్గొన్నారు.



## మూడుచింతలపల్లిలో

# అన్ని వార్డులను కైవసం చేసుకుంటాం

శామీర్ పెట,జనవరి 28(ప్రజా దర్బార్): రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తాయని మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ ఇంచార్జ్, బోడుప్పల్ మాజి మేయర్ తోటకూర అజఎదవ్ అన్నారు. బుధవారం మూడుచింతలవల్లి మున్సిపల్ పోతారం చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడుచింతలపల్లి మున్సిపల్లోని 24 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని చైర్మన్ పీఠం దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఏ వార్డులో చూసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు నీరాజనాలు పడుతున్నారని ప్రభుత్వం ప్రకటించి అమలు చేసిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఒక్క ఇళ్లు కట్టించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో వేల ఇందిరమ్మ ఇండ్లను కట్టించిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆయన కాలేజిలు స్థాపించడం డబ్బులు



దండుకోవడం తప్ప ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదని ఎద్దేవ చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ బుద్ధి చెబుతారని దుయ్యబట్టారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి టికెట్లు ఇస్తామని అన్నారు.మూడుచింతలపల్లి మున్సిపల్లోని అన్ని వార్డుల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంబించి కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని చెప్పారు. కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సిహాయాదవ్, జవహార్నగర్ మున్సిపల్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంతాయాదవ్, నాయకులు లక్ష్మారెడ్డి, వీరేషం, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జయాల పాండు, తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీలో నామినేషన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నాగార్జునసాగర్ (ప్రతినిధి) జనవరి 28(ప్రజాదర్బార్):– రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 28 నుండి 30 వరకు నల్గొండ జిల్లాలోని 6 మున్సిపాలిటీలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు నామినేషన్లు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. బుధవారం అయన నందికొండ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని,సామాగ్రి ,పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూనియర్ కళాశాలలో ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రానికి ఎంపిక చేసిన హాలు ను ,ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులకు, సిబ్బందికి ఓట్ల లెక్కింపు, నామినేషన్ల స్వీకరణ తదితర అంశాలపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఉంటుందని, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. జిల్లాలో 162 వార్డులలో, 475 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని ,అన్ని మున్సిపాలిటీలలో అధికారులు పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాల వంటివి తొలగిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకుగాను 2260 మంది సిబ్బంది అవసరం ఉందని, గ్రామపంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించిన వారిని ఈ ఎన్నికలలో వినియోగించుకుంటున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం జిల్లాకు ఎన్నికల పరిశీలకులను నియమించిందని, గురువారం ఎన్నికల పరిశీలకులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో మొత్తం మూడు లక్షల 9 వేల 97 మంది ఓటర్లు ఉన్నారని ,ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి,ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## యువకుడి ఆలోచనకు ప్రశంసలు..

# సొంత నగదుతో హెల్మెట్ ల పంపిణీ..

### వాహనదారులకు అవగాహన..

ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి 28: ఓ యువకుడికి వచ్చిన ఆలోచన హ్యాట్సాఫ్ అనిపించేలా చేసింది. ఆ యువకుడి ఆలోచన సమాజం కోసం వాహనదారుల ప్రాణాలు భద్రంగా ఉండేందుకు దోహదంచేసేలా ఉంది. పట్టణంలోని సంజయ్ నగర్ కాలనీకి చెందిన గణపతివార్ ప్రశాంత్ రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం నుండి స్ఫూర్తిని పొందాడు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటిస్తేనే రోడ్డుపై జాగ్రత్తగా వాహనాలు నడిపితేనే ప్రాణాలు పదిలం అంటూ ఊరు, పల్లె, పట్టణం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే యువకుడి ప్రశాంత్ రాజ్ కు ఒక ఆలోచన తట్టింది. జరుగుతున్న రోడ్డు ప్రమాదలలో చనిపోయిన వారిలో ఎక్కువ మంది హెల్మెట్ లేకపోవడంతోనే చనిపోయారని గ్రహించాడు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న యువకుడు ప్రశాంత్ రాజ్ వాహనదారులకు హెల్మెట్ పైన అవగాహన కల్పించి వాహనదారులకు హెల్మెట్ పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టాలని అనుకున్నాడు. అనుకున్నట్లు గానే తన సొంత డబ్బులతో కొన్ని ఐఎస్ఐ గుర్తింపు పొందిన క్వాలిటీ హెల్మెట్ లు కొనుగోలు చేసి వాహనదారులకు అవగాహన కల్పించి వారు ఎంత ఇస్తే అంతా తీసుకొని హెల్మెట్ ధరించే విధంగా తనదైన శైలిలో అవగాహన కల్పించారు. బుధవారం పట్టణంలోని బృందావన్ కాలనీ దగ్గరలో రహదారిపై తన స్నేహితులతో కలిసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. ఈ సందర్భంగా అటుగా వస్తున్న వాహనదారులను ఆపి పోలీసులు చేపడుతున్న అరైవ్ అలైవ్ గురించి వివరిస్తూ హెల్మెట్ ధరించకుంటే ఎం అవుతుందో హెల్మెట్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. హెల్మెట్ ఉన్నవారికి హెల్మెట్ పెట్టుకొని ప్రయాణించాలని సూచించారు. దింట్లో భాగంగానే కొందరు ప్రయాణికులు స్పందిస్తూ హెల్మెట్ లను కొనుగోలు చేశారు. యువకుడు కొనుగోలు చేసిన ధరకంటే అతి తక్కువకే హెల్మెట్ లను ఇచ్చారు. తన ఆలోచనకు పలువురు ప్రశంసిస్తూ అభినందించారు. హెల్మెట్ లు ఉచితంగా పంపిణీ చేస్తే దాని విలువ తెలియదని అందుకే ఎంతోకొంత తీసుకొని వాహనదారులకు హెల్మెట్ లను ఇచ్చినట్లు ప్రశాంత్



తెలిపారు. దీనికి సహకరించిన తోటి స్నేహితులు రజినీకాంత్, దేవిదాస్, భజరంగ్, అశోక్, శ్రీకాంత్ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే భవిష్యత్ లో సమాజం కోసం, ప్రజల కోసం మరిన్ని కార్యక్రమలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# రక్తదానంతో బంధాలు బలపడతాయి.

మిర్యాలగూడ జనవరి 28 (ప్రజాదర్బార్):– మిర్యాలగూడ పట్టణంలోనీ జ్యోతి హాస్పిటల్లో నేతాపురం గట్టుమీది తండాకు చెందిన మహిళకు ఏ పాజిటివ్ రక్తం అత్యవసరం అవ్వగా, మేధ సంస్థ కో ఫౌండర్ నాగరాజు వెళ్లి రక్తదానం చేశారు. అలాగే శ్రీనివాసులు హాస్పిటల్లో ఓ మహిళకు కాలువిరిగి శస్త్ర చికిత్స కోసం ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం అవ్వగా తన మిత్రుడు నాగరాజు సమాచారం ఇవ్వడంతో మేధ సంస్థ ఫౌండర్, జర్నలిస్ట్ వేణు వెళ్లి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ,..ఆసుపత్రుల్లో ఆపదలో ఉన్న వ్యక్తులకు వారి బంధువులు, స్నేహితులు పరామర్శించేందుకు వెళ్లినప్పుడు ఆ పేషెంట్ కి వారి సంబంధీకులు రక్తదానం చేయడం మూలంగా వారి బంధుత్వాలు, స్నేహ సంబంధాలు బల పడతాయని, తద్వారా వారి దగ్గరి బంధాల్లో నమ్మకదగ్గమైన నైతిక విలువలతో కూడిన సమాజం ఏర్పడేందుకు అవకాశం ఉ ంటుందని మేధ ఫౌండేషన్ సహా వ్యవస్థాపకులు కనుకుంట్ల నాగరాజు అన్నారు. ఇప్పటికీ తాను 38 సార్లు రక్తదానం చేయడం జరిగిందని,. సహచర మిత్రుడు వేణు 25వ సారి రక్తదానం చేయడం జరిగిందని దీని వల్ల మేము ఏ మాత్రం అనారోగ్యం పాలు అవ్వకపోగా, ఆపదలో ఉన్నవారికీ తన వంతు సహాయపడ్డాము అనే ఆత్మ సంతృప్తితో ఉన్నామని తెలిపారు. మేధ ఫౌండర్ వేణు మాట్లాడుతూ,.. ఉ మ్మడి నల్గొండ జిల్లాల్లో ఇలా పదుల సంఖ్యలో రక్తదానం చేస్తున్న ఎందరో రక్తదాతలున్నారని, నిరంతరం వార్తా పత్రికల్లో వస్తున్న ఇలాంటి వార్తలను చూసైనా రక్తదానం పట్ల వదంతులు వీడి, యువత రక్తదానానికి ముందుకు రావాలని వేణు



పిలుపునిచ్చారు. రక్తదాతల వెంట ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ పోగుల నవీన్, ఉపాధ్యక్షులు కొర్రపిడత లింగరాజు, సెక్రటరీ షెరోజ్ బాబా, మేధ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ వీరమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులు నాగేంద్ర బాబు, నక్కా యాదగిరి తదితరులు ఉ న్నారు.

# శిర్డీ మెగా కిచెన్.. ముచ్చట్లు ఎన్నో!






**ప్రతిరోజూ సుమారు యాభైవేలమందికి భోజనం పెట్టే మహా సంస్థానమిది. అతి పెద్ద వంటిళ్ల జాబితాలో ఒకటిగానూ ప్రసిద్ధి. భారీ పాత్రల్లో కమ్మని వంటకాల్ని వండి వార్చే వంటవాళ్లు ఒకవైపూ, ఆ ప్రసాదాన్ని భక్తులకు అంతే ప్రేమగా వడ్డించే సేవకులు మరోవైపూ కనిపిస్తారిక్కడ. 'ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెడితే, నన్ను సేవించినట్లే' అన్న బాబా మాటలకు రూపమిస్తూ, ఉదయం నుంచి రాత్రివరకూ ఏ సమయంలో వచ్చినా కాదూ లేదూ అనకుండా భోజనం పెట్టే ఆ అతి పెద్ద అన్నసత్రమే శిర్డీలోని 'మహా ప్రసాదాలయ'.**

శిర్డీ సాయిబాబా... వీధివీధీ తిరిగి భిక్షాటన చేసి, దాతలు ఇచ్చిన బియ్యం, సరుకుల్ని ఓపెద్ద గుండిగలో వేసి స్వయంగా వండి నిరుపేదలకూ, మూగజీవాలకూ కడుపు నింపిన కరుణామయుడు. బాబా అప్పుడు ప్రారంభించిన ఆ అన్నదాన కార్యక్రమాన్ని నేటికీ కొనసాగిస్తూ... ఆ సాయినాథుడి దర్శనార్థం వచ్చే వేలమంది భక్తులకు కమ్మని భోజనాన్ని పెట్టేందుకు ప్రారంభించిందే 'సాయిబాబా ప్రసాదాలయ'. శిర్డీలోని ఈ అన్నసత్రం దేశంలోని మెగా కిచెన్‌లలో ఒకటి కావడం గమనార్హం. పూర్తిగా సోలార్ విద్యుత్తుతో పనిచేసే ఈ వంటింటి నిర్మాణం, ఇక్కడ వండే వంటకాలు, రోజూ ఆ ప్రసాదాన్ని స్వీకరించే భక్తుల సంఖ్య, అదనంగా నిర్వహించే అన్నదానం... ఇలా, ప్రతిదీ ఆసక్తికరమే.

శిర్డీ సంస్థానం... ఆ సాయినాథుడు స్వయంగా నడయాడి, మహాసమాధి పొందిన పరమ పవిత్రమైన ప్రదేశం. ఆయన ఇప్పుడు లేకపోయినా – గర్భాలయంలో బాబా విగ్రహంతోపాటు, సాయి సమాధినీ, అప్పట్లో బాబా వెలిగించిన ధునినీ, వేపచెట్టునీ దర్శించుకుని పునీతులవుతారు భక్తులు.ఆ తర్వాత వాళ్ల అడుగులు ప్రసాదాలయవైపు పడతాయి. బాబా సన్నిధి నుంచి కేవలం అరకిలోమీటరు దూరంలో ఉండే ఈ అన్నసత్రం ముందు– వంటచేస్తున్న బాబా భారీ విగ్రహం ఆశ్చర్యపరుస్తుంది. అది దాటుకుని లోపలికి వెళ్లే భక్తులకు ప్రసాదాలయ స్వాగతం పలుకుతుంది. ఒక అంతస్తుతో ఉండే ఈ అన్నసత్రంలో సుమారు అయిదువేలమంది ఒకేసారి కూర్చుని భోజనం చేయొచ్చు. అంటే... గ్రౌండ్‌ఫ్లోరులో మూడువేలఅయిదువందల మంది కూర్చునేలా విశాలమైన హాలూ, పై అంతస్తులో వెయ్యిమంది చొప్పున భక్తులు భోజనం చేసేలా మరో రెండు హాళ్లూ ఉంటాయి. ఇంచుమించు ఏడున్నర ఎకరాల్లో ఉండే ఈ భారీ ప్రసాదాలయాన్ని దాదాపు ఇరవై ఏళ్లక్రితం నిర్మించారు. పూర్తిగా సోలారు విద్యుత్తుతో పనిచేసేలా ఈ కిచెన్ పైకప్పు పైన డెబ్బైమూడు సోలారు ప్యానెళ్లు కనిపిస్తాయి. ఇవి సూర్యరశ్మిని గ్రహిం చి, విద్యుత్తును ఆవిరి రూపంలో అందిస్తాయి. అలా వచ్చే ఆవిరితోనే ప్రతిరోజూ క్వింటాళ్లకొద్దీ ఆహారపదార్థాలు చాలా తక్కువ సమయంలో పూర్తవుతాయి. వేడివేడి ఆవిరి తీవ్రత వల్ల వందకిలోల అన్నం.. కేవలం పది నిమిషాల్లో తయారవుతుంది. వంట ఒకటే కాకుండా కూరగాయల్ని కడిగేందుకూ వందలకొద్దీ చపాతీల తయారీకీ, వంటచేసిన భారీ పాత్రల్ని శుభ్రం చేసేందుకూ... ఇలా వంటశాలలోని ప్రతి పనికీ ఈ సోలారు విద్యుత్తునే ఉపయోగిస్తారిక్కడ. పరిశుభ్రతకు ప్రాధాన్యం : ప్రత్యేక సందర్భాల్లో డెబ్బైవేల నుంచి లక్షమంది దాకా... సాధారణ సమ యాల్లో రోజుకు దాదాపు యాభై వేలమంది వరకూ భోజనం చేసే ఈ ప్రసాదాలయలో అర్ధరాత్రి ఒంటిగంట నుంచే వం టవాళ్లు వంటలు చేయడం మొదలుపెడతారు. మొదట అల్పాహారాన్నీ, ఆ తర్వాత భోజనాన్నీ సిద్ధం చేస్తారు. అల్పాహారాన్ని ప్యాకెట్ల రూపంలో ఉదయం తొమ్మిది గంటలవరకూ అందిస్తే... భోజనాన్ని మాత్రం ఉదయం నుంచి రాత్రి తొమ్మిదిన్నర గంటలవరకూ పెడతారు. భోజనంలో ఒక స్వీటు, చపాతీ, అన్నం, పప్పు, రెండురకాల కూరలూ ఉంటాయి. ఇవన్నీ తయారుచేసేందుకు పది నుంచి పన్నెండు మంది వంటవాళ్లూ, ఆ పదార్థాలను వడ్డించేందుకు వందలాది సేవకులూ అందుబాటులో ఉంటారు. డైనింగ్‌హాలులో అందరితో కాకుండా ఓ కుటుంబం లేదా అయిదారుగురు స్నేహితులు కలిసి విడిగా తినాలనుకునేవారు మొదటి అంతస్తులో ఉండే హాళ్లకు వెళ్లొచ్చు. అయితే ఇందుకోసం కౌంటరులో యాభైరూపాయల టోకెన్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. అక్కడ, రెస్టరంట్లలో మాదిరి వడ్డిస్తారన్నమాట. ఇక, ఈ మెగా కిచెన్‌లో ఓ వైపు నిరంతరం పప్పులు ఉడుకుతుంటే, మరోవైపు కూరలు తయారవుతాయి. అదే సమయంలో యంత్రాలు చపాతీ పిండిని కలిపితే వలంటీర్లు చపాతీలను చేస్తుంటారు. రైస్ బాయిలర్లలో అన్నం వేడివేడిగా తయారవుతుంటుంది. వీటన్నింటితో కిచెన్ హడావుడిగా కనిపించినా... భక్తులు ఎప్పుడు వచ్చినా భోజనం వడ్డించేందుకు వలంటీర్లు సిద్ధంగా ఉంటారు. అయినప్పటికీ డైనింగ్‌హాలుతోపాటు కిచెన్ సైతం అప్పుడే తెరిచారా అన్నట్లుగా ఎంతో పరిశుభ్రంగా కనిపించడం గమనార్హం. అన్నింటికీ మించి, పదార్థాలను ఎప్పుడు ఎన్నిసార్లు తయారుచేసినా కూడా రుచిలో ఏ మాత్రం తేడా ఉ ండదట. ఈ వంటలన్నీ చేసేందుకు ఉపయోగించే నిత్యావసరాల మోతాదు వందలకేజీల్లో ఉంటుంది. ఉ దాహరణకు రోజూ చపాతీలకోసం దాదాపు 350 కిలోల గోధుమపిండిని ఉపయోగిస్తారు. దాంతోపాటు 250 కిలోల బియ్యం, 70 కిలోల పప్పులు, 80 కిలోల వరకూ ఇతర దినుసులు, వంద లీటర్ల నూనె... వాడతారు. అదే ప్రత్యేక సందర్భాల్లో అయితే... ఇలా, ప్రతిదీ ఆసక్తికరమే. శిర్డీ సంస్థానం... ఆ సాయినాథుడు స్వయంగా నడయాడి, మహాసమాధి పొందిన పరమ పవిత్రమైన ప్రదేశం. ఆయన ఇప్పుడు లేకపోయినా – గర్భాలయంలో బాబా విగ్రహంతోపాటు, సాయి సమాధినీ, అప్పట్లో బాబా వెలిగించిన ధునినీ, వేపచెట్టునీ దర్శించుకుని పునీతులవుతారు భక్తులు.ఆ తర్వాత వాళ్ల అడుగులు ప్రసాదాలయవైపు పడతాయి. బాబా సన్నిధి నుంచి కేవలం అరకిలోమీటరు దూరంలో ఉండే ఈ అన్నసత్రం ముందు– వంటచేస్తున్న బాబా భారీ విగ్రహం ఆశ్చర్యపరుస్తుంది. అది దాటుకుని లోపలికి వెళ్లే భక్తులకు ప్రసాదాలయ స్వాగతం పలుకుతుంది. ఒఱ సరకుల సంఖ్య రెట్టింపు అవుతుందని చెబుతారు ప్రసాదాలయ నిర్వాహకులు. ప్రసాదాన్ని పంపిస్తారు కూడా... : ఆలయాల్లో ఏర్పాటు చేసిన అన్నసత్రాలు సాధారణంగా అక్కడికి వచ్చే భక్తులకు మాత్రమే భోజనాన్ని ఉ చితంగా పెడతాయి. కానీ, శిర్డీలో మాత్రం... ఆ సేవ కేవలం భక్తులకు మాత్రమే పరిమితం కాదు. ఎలాగంటే... శిర్డీలో స్థానికంగా ఉండే సాయినాథ్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్న రోగులకూ, వాళ్లతో వచ్చే సహాయకులకూ ఈ ప్రసాదం వెళ్తుంది. అలాగే దగ్గర్లో ఉన్న ద్వారకామాయి వృద్ధాశ్రమానికీ, సంత్‌ధ్యానేశ్వర్‌పాఠశాల, సబ్ కా మాలిక్ స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థులకూ ఆహారాన్ని అందిస్తారు. ఇక్కడ అంధులకూ, బధిరులకూ ప్రత్యేకంగా బాబలేశ్వర్ పేరుతో ఓ పాఠశాల ఉంటుంది. అక్కడికీ ప్రతిరోజూ భోజనాన్ని పంపిస్తారు ప్రసాదాలయ నిర్వాహకులు. వీటన్నింటికోసం రోజూ అదనంగా మూడువేలకు పైగా భోజనాల్ని తయారుచేస్తారట. ఈ కార్యక్రమాలన్నీ సజావుగా సాగేందుకు అవసరమైన నిధుల్ని సాయిసంస్థాన్‌కు వచ్చే హుండీనుంచీ, దాతలు ఇచ్చే డబ్బునుంచీ ఉపయోగిస్తారు. సూటిగా చెప్పాలంటే – ఏడాదికి దాదాపు మూడుకోట్ల రూపాయలకు పైగా ఈ అన్నదానానికి ఖర్చు అవుతుందట. ఆసక్తికరమే..: ఈ వంటశాల పూర్తిగా సోలారు విద్యుత్తుతో ఆటోమేటిక్‌గా పనిచేయడం వల్ల... ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు చమురు వినియోగం దాదాపు ఎనభైశాతం వరకూ తగ్గిందని అంటారు నిర్వాహకులు. ఇందువల్ల ఒక రోజులో దాదాపు రెండువందల కేజీల గ్యాస్ వినియోగం ఆదా అవుతోందట. ఈ మెగాకిచెన్‌పైన అమర్చిన సోలార్‌ప్యానెళ్లు పొద్దుతిరుగుడు పువ్వు మాదిరి పనిచేస్తాయి. అంటే.... భానుడి తీరును బట్టి ఉదయం తూర్పు, ఆ తర్వాత దక్షిణం క్రమంగా పశ్చిమంవైపు ఈ ప్యానెళ్లు తిరుగుతాయి. ఒకవేళ ఎప్పుడైనా ఎండ రాకపోయినా కూడా ఇక్కడ అమర్చిన పైపుల్లో ఆవిరి నిల్వ ఉండటంతోపాటు వాటికి అనుసంధానమైన గ్యాస్ సిలిండర్లతో ఈ కిచెన్ ఎలాంటి ఆటంకం లేకుండా నడుస్తుంది. ఈ కిచెన్‌పైన సోలార్‌ప్యానెళ్లను ఏర్పాటు చేసేందుకు దాదాపు ఏడాది సమయం పట్టిందట. ఒక్కో ప్యానెల్ బరువు సుమారు అయిదువందల కిలోలవరకూ ఉంటుంది. ప్రసాదా లయ కిచెన్‌లో పన్నెండుమంది వంటవాళ్లు కాకుండా ప్రతిరోజూ అదనంగా అయిదారువందల మంది వలంటీర్లు రెండు షిఫ్టుల్లో సేవలందిస్తారు. ఇది పూర్తిగా సోలారు విద్యుత్తుతో తయారవడం వల్ల... సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఈ కిచెన్‌కు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు కూడా వచ్చాయి. ఈ వంటశాలలో పాటించే పరిశుభ్రత, ఆహారపదార్థాల నాణ్యత కారణంగా ఈ కిచెన్‌కు ఐఎస్ఓ గుర్తింపు కూడా వచ్చింది. భోజనాన్ని ఉచితంగా పెట్టినా, టిఫిన్‌కు మాత్రం అయిదురూపాయలు వసూలు చేస్తుంది ట్రస్టు. ఈ టిఫిన్‌ను కూడా రోజుకు అయిదువేలమందికి తయారుచేస్తారు.

# జయశంకర్ జిల్లా మారుతుందన్న దుష్ప్రచారాన్ని మానుకోండి.

**-- చిత్తశుద్ధితో పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం.. ఒకవేళ జయశంకర్ జిల్లా మారితే నేను రాబోయే ఎన్నికల్లో పోటీ చేయను.. -- అబద్ధాలు ఎక్కడ పుట్టాయంటే కేసీఆర్ ఇంట్లోనే పుట్టాయి.. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి..భూపాలపల్లిలో ఉభయ కమ్యూనిస్టులతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

భూపాలపల్లి,ప్రజాదర్బార్ ప్రతినిధి జనవరి 28..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుతుందన్న దుష్ప్రచారాన్ని మానుకోండని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు బుధవారం సాయంత్రం భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉభయ కమ్యూనిస్టు నేతలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు ఇతర ముఖ్య నేతలతో విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గడిచిన రెండేళ్ల సమయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో సుమారు రూ.350 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుతుందని కొంతమంది నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఒకవేళ జిల్లా మారితే నేను(ఎమ్మెల్యే) రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు మీకు బుద్ధి చెప్పి, 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదిం చి, అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించుకోవడం ఖాయమన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంటే, మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. అభివృద్ధి పనులపై ఎవరికైనా సందేహాలు ఉంటే అధికారికంగా వివరాలు తెలుసుకోవచ్చని, కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని, ప్రజలు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా



అధ్యక్షుడు కరుణాకర్, సీపీఐ, సిపిఎం నాయకులు రాజ్ కుమార్, సాయిలు, రమేష్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడి పూజ

**--భక్తులతో కిటకిటలాడిన గ్రామం--శివనామ స్మరణతో మారుమ్రోగిన చిన్నఎల్కిచర్ల-- ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను మంత్రముగ్ధులను చేసిన కార్యక్రమాలు**

కొందుర్గు జనవరి 28(ప్రజాదర్బార్):-కొందుర్గు మండలం చిన్నఎల్కిచర్ల గ్రామం శివనామ స్మరణతో మారుమ్రోగింది. గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడి పూజ కార్యక్రమం గురుస్వామి కమ్మరిభూపాలాచారి గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ప్రభాత వేళ నుంచే శివనామ స్మరణ, మంత్రోచ్చారణలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ద్వాదశ జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా భక్తులు శివ దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శివస్వాముల కుంభమేళా వాతావరణం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా శివ సత్తుల విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శివభక్తితో నిండిన విన్యాసాలు, శివశక్తి ప్రదర్శనలు అందరినీ ఆధ్యాత్మిక భావోద్వేగాలకు గురిచేశాయి. అదేవిధంగా జంగిరెడ్డి మధుర గీతాలు భక్తుల హృదయాలను హత్తుకున్నాయి. శివుని మహిమను చాటే భక్తి గీతాలు, నామస్మరణతో వాతావరణం ఆధ్యాత్మిక పరిమళంతో నిండిపోయింది. గురుస్వామి కమ్మరిభూపాలాచారి మాట్లాడుతూ... శివుని కృపతో గ్రామంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పుకు దోహదపడతాయని తెలిపారు. శివభక్తి ద్వారా మనసుకు శాంతి, జీవనానికి మార్గదర్శనం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, శివస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమం ముగింపులో మహాప్రసాద వితరణ జరగగా భక్తులు శివుని అనుగ్రహంతో పరవశించి



పోయారు. మొత్తానికి చిన్నఎల్కిచర్ల గ్రామం ఒక రోజు పాటు శివమయంగా మారి, భక్తి పరవశంతో ఆధ్యాత్మిక ఉత్సవానికి వేదికగా నిలిచింది.

## ఈ కేవైసీ చివరి 15 రోజులు

హైదరాబాద్, : రేషన్ కార్డుదారులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ హెచ్చరిక జారీ చేసింది. రేషన్‌కార్డు దారులందరికీ ఈ-కేవైసీ తప్పని సరి చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ పూర్తి కాని యూనిట్లకు ఈకేవైసీ పూర్తి చేయకుంటే రేషన్ కోటా నిలిపివేస్తామని ఇప్పటికే అధికారులు పలుమార్లు హెచ్చరించినా జనాలు నిర్లక్ష్యం వీడటం లేదు. రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్న సభ్యులం దరూ సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు వేసి అప్‌డేట్ చేయించుకోవాలి. రేషన్ కార్డు సభ్యులు ఈ-కేవైసీ చేసుకుంటేనే రేషన్ అందిస్తామని, లేదంటే వారందరికీ రేషన్ ఆపివేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో రేషన్ కార్డుల వినియోగ దారులు ఆందోళన చెందుతున్నారు.రెం డేండ్లుగా ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నా వినియోగదారులు పూర్తి స్థాయిలో అప్‌డేట్ చేసుకోవడం లేదు. ఈ క్రమంలో డిసెంబర్ 31వ తేదీలోపు మిగిలిన వారంతా

# గర్జించని ఉత్పాదక సింహం

ప్రధాని నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లకే ఓ సింహాన్ని తెరమీదకు తెచ్చారు. యంత్రభాగాలతో నిండిన లోహపు సింహం బొమ్మను 'మేక్ ఇన్ ఇండియా'కు ప్రతీకగా రూపొందించారు. భారత స్వదేశీ తయారీ రంగాన్ని ఉరుకులు పరుగుల మీద ఉద్ధరిస్తామనేది దాని వెనుకనున్న ఉద్దేశం. నిజానికి అది పూర్తిగా ఎన్డీయే సర్కారు ఊహించి, రూపొందించిన కార్యక్రమం కూడా కాదు. అంతకుముందే మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఉత్పాదకత కార్యక్రమానికి రంగులు, హంగులు కలిపి అట్టహాసం చేశారు. మోదీ మూడోవిడ త అధికారం చేపట్టి అప్పుడే ఏడాది దాటింది. ఈ పదకొండేండ్ల కాలంలో ఆ సింహం గర్జించలేక పోయింది. పైగా పారిశ్రామిక వృద్ధికి ఊతమివ్వాల్సిన కార్యక్రమం వృద్ధిని స్తంభింపజేయడమే కాకుండా కుంచించుకుపోయేలా చేసింది. దేశ జీడీపీలో ఉత్పాదకరంగం వాటాను 16 శాతం నుంచి 2022 నాటికి 25 శాతానికి పెంచుతామని గొప్పలు చెప్పుకున్నారు. కార్యక్రమానికి బ్రాండింగ్ బాగానే చేశారు కానీ క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించలేక అది చతికిల బడింది. 2022లో పథకం అతీగతీ లేకుండా ఉండిపోవడంతో గడువును 2025కు పొడిగించా రు. అంతిమంగా మాటలకూ, చేతలకూ పొంతన లేకుండా పోయింది. జీడీపీలో ఉత్పాదకరంగం వాటా పెరగడం అటుంచి 2023-24లో 13 శాతానికి పడిపోయింది. ఉపాధి కల్పన మరీ దారుణం. 2016-17లో ఉత్పాదక రంగం ఉద్యోగాలు 5.1 కోట్ల నుండి 2020-21లో 2.7కోట్లకు, అంటే సగానికి పడిపోవడం కార్యక్రమం ఘోరవైఫల్యానికి అద్దం పడుతున్నది. ఆర్థికవ్యూహం స్థానంలో కాకమ్మ కబుర్లు, ఆచరణీయత స్థానంలో జిమ్మిక్కులు, నినాదాలు జొరబడితే జరిగే దుష్ఫలితాలు ఎలా ఉంటాయో ఇది తెలియజేస్తున్నది. నోట్ల రద్దు వంటి అనాలోచిత నిర్ణయం చిన్న, మధ్యతరహా పరిశ్రమల నడ్డి విరిచింది. ఉత్పాదక రంగం వెను కబాటు వల్ల దిగుమతు లు చేసుకోక తప్పని పరిస్థితిలో పడిపో యాం.

# కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేద్దాం..

## - కార్పొరేషన్ ను కైవసం చేసుకుందాం.. కష్టపడ్డ కార్యకర్తలకు తగిన న్యాయం తప్పకుండా జరుగుతుంది.. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

ప్రజాదర్బార్, కరీంనగర్ : కార్పొరేషన్ ఎన్నికల్లో నాయకులం కార్యకర్తలం అందరం కలిసి సమిష్టిగా కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామనీ, నగరపాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పోటీ చేసే కార్పొరేటర్ ఆశావహులతో బుధవారం సాయంత్రం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సమావేశానికి వెలిచాల రాజేందర్ రావ్ హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన నాయకులు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు తగిన న్యాయం చేస్తారని తెలిపారు. వారందరికీ నామినేటెడ్ పదవులు దక్కుతాయని పేర్కొన్నారు. పార్టీలో సీనియారిటీ ఆదరణ ఆర్థిక పరిస్థితి



సర్వే ప్రకారం కార్పొరేటర్ టికెట్లు అధిష్టానం కేటాయిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్ ఇతర ముఖ్య నేతలు కార్పొరేటర్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావాహులు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసవం ఖర్చులు మావే దంపతులకు చైనా బంపర్ ఆఫర్

బీజింగ్: దేశంలో జననాల రేటును పెంచేందు కు ఇటీవలే కండో మ్‌పై ట్యాక్స్ విధించిన చైనా తాజాగా మరో బంపర్ ఆఫర్ ప్రకటిం చింది. మహిళలకు ప్రసవానికి ముందు, ప్రసవ సమయం, ఆ తరువాత అయ్యే మొత్తం వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించే విధంగా ఒక విధానాన్ని తీసుకురానున్నట్టు ప్రకటించింది. ప్రసవ సంబంధిత వైద్య ఖర్చుల్లో పౌరులు తమ జేబులో నుంచి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకుం టామని చైనా నేషనల్ హెల్త్‌కేర్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. గర్భధారణ అనంతరం మెడికల్ చెకప్‌లు, ప్రసవం సమయంలో అందించే సేవలు, ప్రసవం తరువాత జరిగే చికిత్స ఖర్చులను కూడా ఈపాలిసీలో భాగం చేస్తామని తెలి పింది. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజె క్టుగా పలు ప్రావిన్స్‌లలో అమలు చేస్తున్నా మని, త్వరలో దేశవ్యాప్తంగా విస్తరిస్తామని పేర్కొంది. చైనాలో వరుసగా మూడు సంవ త్సరాల నుంచి జనాభా పెరుగుదల తగ్గుము ఖం పట్టింది. 2019లో జననాల రేటు కోటిన్నర ఉండగా అది 2024 నాటికి 95 లక్షలకు పడిపోయింది. దీంతో ఒకప్పుడు జనాభాను అరికట్టేందుకు ప్రపంచంలోనే అత్యంత కఠినమైన కుటుంబ నియం త్రణ విధానాలు అమలు చేసిన చైనా ఇప్పుడు అందుకు విరుద్ధంగా చర్యలు తీసుకుంటు న్నది. 1980 నుంచి 2015 మధ్య కాలంలో ఒక జంటకు ఒకే బిడ్డ విధానాన్ని చైనాలో అమలు చేశారు. ఆ తరువాత 2015 నుంచి 2021 మధ్య ఇద్దరు బిడ్డలను కనేందుకు అనుమతించారు. అయినప్పటికీ జననాల రేటు పెరగకపోవడంతో ఇప్పుడు ప్రోత్సాహకాలవైపు మళ్లింది.



# ‘షీ నరేట్స్’ జాతీయ కార్యక్రమానికి శ్రీకారం

## -తెలంగాణ ప్రభుత్వ సహకారంతో మీ స్కూల్ సినీ స్టార్టప్ ఇంక్యుబేటర్

హైదరాబాద్, జనవరి 28 (ప్రజా దర్బార్) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగన్న బలమైన స్టార్టప్ వ్యవస్థ దిశగా భారతదేశం జనవరి నెలను జాతీయ స్టార్టప్ మాసంగా జరుపుకుంటున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ సృజనాత్మకత, ఆవిష్కరణల కేంద్రంగా ఎదుగుతున్న వేళ మీడియా, ఎంటర్?టైన్?మెంట్ అండ్ ఎంటర్?ప్రెన్యూర్?షిప్ స్కూల్(మీస్కూల్) హైదరాబాద్?లోని టీ-హబ్?లో ఇంక్యుబేటర్, 10 వేల మంది బాలికల కోసం కథన శక్తిని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా ‘షీ నరేట్స్’ అనే జాతీయ స్థాయి కార్యక్రమంలో మీస్కూల్ ఇంక్యుబేటర్?ను ఈ ఇంక్యుబేటర్?ను టీ-హబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తాలూకా కాన్వొకేషన్?కు అధ్యక్షతన నార్త్?స్టార్ ఎంటర్?టైన్?మెంట్?కు చెందిన శరత్ మారార్, సిల్లీమాంక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ రెడ్డి సమక్షంలో



తెలంగాణ ఇన్నోవేషన్ సెల్(టీజీఐసీ) సీఈఓ మేరాజ్ ఫహీమ్, సహిల్ రాజ్ సుమన్(లీడ్ కమ్యూనికేషన్, టీజీఐసీ) అధికారికంగా ప్రారంభించారు. ప్రతిభ పులిజాల, సునీల్ పులిజాల స్థాపించిన మీస్కూల్, గత మూడు సంవత్సరాలుగా సినీ వ్యాపారవేత్తలను తీర్చిదిద్దుతూ అధికారిక ఇంక్యుబేటర్?గా రూపాంతరం చెందింది. సృజనాత్మకతను వ్యాపారంతో అనుసంధానించేందుకు రూపొందించిన సినీప్రెన్యూర్ ప్రోగ్రామ్ మూడు సంవత్సరాల ప్రయాణంలో నిరంతర పరిశీలన, అభివృద్ధి, ఫలితాల ఆధారంగా విస్తరించింది. ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం కాన్వొకేషన్ కార్యక్రమం నిర్వహించారు.

# కేఎల్‌హెచ్ క్యాంపస్‌లో ఏఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 28 (ప్రజా దర్బార్) : కేఎల్?హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్ జనవరి నెలలో అధ్యాపకుల సామర్థ్యవృద్ధి, విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రోత్సాహం, పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పలు అకడమిక్, స్కిల్ డెవలప్?మెంట్ కార్యక్రమాలను నిర్వహించినట్లు కేఎల్ డీమ్?డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్. కోనేరు లక్ష్మణ్ హవీష్ తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్(ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో జనవరి 27 నుంచి 31 వరకు ‘ఏఐ డ్రైవన్ మోడల్స్ ఫర్ ఆటోనోమౌస్ నావిగేషన్ సిస్టమ్స్’ అనే ఐదు రోజుల నైపుణ్యాభివృద్ధి వర్క్?షాప్ నిర్వహించబడుతోందని తెలిపారు. ఈ వర్క్?షాప్?కు డి.ఎస్.టీ-ఐ-హబ్ డాట, ఐఐటి హైదరాబాద్ పూర్తి స్థాయిలో స్పాన్సర్ చేస్తుండగా, కృత్రిమ మేధస్సు ఆధారిత నావిగేషన్ ఫ్రేమ్?వర్క్?లు, ఆటోనమస్ సిస్టమ్స్?పై నిపుణుల ప్రసంగాలు, హ్యాండ్స్-ఆన్ సెషన్ల ద్వారా శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల ‘ఎడ్యుటైన్?మెంట్-2026’ పేరుతో నిర్వహించిన జాతీయ స్థాయి సింఫోజియం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్.ముక్తేశ్వర రావు ఐఏఎస్ హాజరై ప్రసంగించినట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డా.ఎ.రామకృష్ణ మాట్లాడుతూ అదేవిధంగా, కేఎల్?హెచ్?లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్(సీఎస్ఈ) విభాగం జనవరి 20 నుంచి 24 వరకు ‘మోడరన్ ప్రోగ్రామింగ్ శీఅ ఎమర్జింగ్ టెక్నాలజీస్’ అనే ఐదు రోజుల స్టాఫ్ డెవలప్?మెంట్ ప్రోగ్రామ్?ను నిర్వహించినట్లు చెప్పారు. ఏఐ ఆధారిత మైక్రోసాఫ్ట్ ఆఫీస్ టూల్స్, పైథాన్ ప్రోగ్రామింగ్ మరియు ఏఐ లైబ్రరీలు, వెబ్ డెవలప్?మెంట్ మౌలికాంశాలు, డెవ్?ఆప్స్ వర్క్?ఫ్లోలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. విజయవంతంగా పూర్తి చేసిన సిబ్బందికి సర్టిఫికెట్లు ప్రదానం చేశామన్నారు.



# మునిసిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి

## - మునిసిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయనీదేవి -బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వి.సి సమావేశ మందిరంలో మునిసిపల్ ఎన్నికలపై అఖిలపక్ష సమావేశం



(ప్రజాదర్బార్/ మహబూబునగర్)మునిసిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకు కాత్యాయనీ దేవి ఐఏఎస్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మునిసిపల్ ఎన్నికలపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ.డి. జానకి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మంగళవారం షెడ్యూల్ జారీ చేసిందని, జనవరి 28 నుండి 30 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేటప్పుడు చెక్ లిస్ట్ ప్రకారం అన్ని డాక్యుమెంట్లు జతచేయాలని తెలిపారు. మోడల్ కోడ్ పాటించాలని కోరారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని కాత్యాయనీ దేవి కోరారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో భూత్పూరు, దేవరకద్ర మున్సిపాలిటీలు, మహబూబ్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కలుపుకొని రెండు లక్షల 19 వేల 989 మంది ఓటర్లు ఉన్నారని, 82 వార్డులు, 320 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున 100 మీటర్ల పరిధిలో బి.ఎం.ఎస్.ఎస్ 163 వ సెక్షన్ అమలులో ఉంటుందని, ఓటర్లను ప్రలోభ పెట్టే పనులు ఎవ్వరు చేయకూడదని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ తో పాటు, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు జనరల్ అబ్జర్వర్గా ఐఏఎస్ అధికారిని కాత్యాయనీ దేవి, ఎన్నికల వ్యయ పరిశీలకులుగా శ్రీనివాస్ బాబు లను రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించిందన్నారు. జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా స్థాయిలో కలెక్టర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కంట్రోల్ రూమ్ నంబర్ 08542 241165 కు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ. డి. జానకి మాట్లాడుతూ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా నిర్వహించడంలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు నామినేషన్ మొదలుకొని కౌంటింగ్ వరకు అన్ని నియమ, నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ప్రచారానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ర్యాలీలలో పాల్గొనే వారి సంఖ్య, రూట్ ను ముందే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మవద్దని, వ్యక్తిగత, రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని, ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించేలా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రాపర్టీ టాక్స్ నో డ్యూస్ సర్టిఫికెట్ త్వరగా ఇప్పించాలని కోరారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలి





(ప్రజాదర్బార్/ మహబూబునగర్)మునిసిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం మహబూబ్న గర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయుటకు పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి లోటు పాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జతచేయాలు చెక్లిస్ట్ స్పష్టంగా తెలిసేలా ప్రదర్శించాల ని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని సూచించారు. ఫ్రీ సింబల్స్ ను ప్రదర్శించాలని తెలిపారు. కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజులు రెడ్డి, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారి, వార్డు అధికారులు ఉన్నారు.

# సాందీపనిలో ఎంప్లాయిమెంట్ కార్డుల పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి జనవరి 28ఈ రోజు సాందీవని డిగ్రీ కళాశాలలో జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఆద్వర్యంలో సుమారు 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎంప్లాయిమెంట్ ఐడెంటిటీ కార్డు లను అందజేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వీ. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎంప్లాయ్మెంట్ కార్డు యొక్క ప్రాధాన్యాన్ని వివరిస్తూ, అందరూ ఎంప్లాయిమెంట్ ఐడెంటిటీ కార్డు కలిగి ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబా మాట్లాడుతూ ఎంప్లాయిమెంట్ కార్డు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ డేటా ఆపరేటర్ ఆనంద్ గారు, ఉపన్యాసకులు ప్రభాకర్,ఆంజనేయులు,సురేష్,శంకర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనాల వెనక రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

జగిత్యాల ప్రతినిధి జనవరి 28 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకై వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసుకునే కార్యక్రమాన్ని మేడిపల్లి ఎస్ఐ ఎం.శ్రీధర్ రెడ్డి సమక్షంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని,వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు లేక ఎంతోమంది ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్ని రకాల వాహనాలకు వెనక భాగంలో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని, సెల్ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటివి మానుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదే కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ, మేడిపల్లి కేంద్రం వారి సహకారంతో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమారం సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్, నవీన్, మేఘమాల, విద్యాసాగర్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ రవాణా శాఖ ఆధ్వర్యంలో 2కే వాకథాన్ నిర్వహణ

## - పాలమూరు యూనివర్సిటీ నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు 2కె వాక తాన్ - ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్. శ్రీనివాస్


(ప్రజాదర్బార్/ మహబూబునగర్)జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మహబూబ్ నగర్ రవాణా శాఖ ఆధ్వర్యంలో 2కే వాకతాన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అన్నారు. యువత రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండి, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే ప్రమాదాలను నివారించ గలుగుతాం" అని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో బాధ్యత భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం పోలీసు శాఖ తరపున అదనపు ఎస్పీ ఎన్. బి. రత్నం మాట్లాడుతూ రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వాడకం వల్ల




ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిబుల్ రైడింగ్, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఈ 2కె వాకతాన్ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా రవాణా అధికారి రవికుమార్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన వ్యక్తం అవగాహన కలిగించారు.

# మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ, దేవరకద్ర, భూత్పూరు మునిసిపాలిటీలలో తొలి రోజు నామినేషన్లు

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ, దేవరకద్ర, భూత్పూరు మునిసిపాలిటీలలో మొదటి రోజుగురువారం నమోదైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్నగర్ నగరపాలక సంస్థ లో మొత్తం 60 డివిజన్ లు ఉండగా గురువారం మొత్తం 9 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అందులో భారతీయ జనతా పార్టీ 4, కాంగ్రెస్ 3, స్వతంత్ర అభ్యర్థులు 2 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అలాగే దేవరకద్ర మునిసిపాలిటీ లో మొత్తం 12 కౌన్సిలర్ స్థానాలకు గాను మొదటి రోజైన గురువారం 4 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అందులో బిజెపి 2, కాంగ్రెస్ 1,



2nd ORDINARY ELECTIONS TO MUNICIPALITIES & MUNICIPAL CORPORATIONS, 2026
PROFORMA-I
Report on filing of Nominations for Ward Members
(To be generated through Te-Poll and sent every day from the date fixed for receipt of Nominations till the last date for receipt of nominations i.e., from 28.01.2026 to 30.01.2026)

Name of the District:: MAHABUBNAGAR
No.of ULBs:: 3
Total No.of Wards:: 82
Dated:- 28.01.2026

| S.No | Name of the Municipality/Municipal Corporation | No.of Wards | No.of Nominations filed | | Political Partywise - Total No.of Nominations filed (cumulative) | | | | | | | | | | | Total Nomination filed (As on date) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | No.of Candidates | No.of Nominations filed | AAP | BSP | BJP | CPI (M) | INC | AIMIM | BRS | TDP | YSRCP | Recognized Parties in other States & other Registered Political Parties with TGSEC | Independents | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 1 | Mahabubnagar Municipal Corporation | 60 | 9 | 9 | 0 | 0 | 4 | 0 | 3 | 0 | 0 | 0 | 0 | 0 | 2 | 9 |
| 2 | Devarakadra Municipality | 12 | 4 | 4 | 0 | 0 | 2 | 0 | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 4 |
| 3 | Bhoothpur Municipality | 10 | 1 | 1 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 1 | 1 |
| TOTAL | | 82 | 14 | 14 | 0 | 0 | 6 | 0 | 4 | 0 | 1 | 0 | 0 | 0 | 3 | 14 |

Additional Collector (LB) &
Addl. District Election Authority,
Mahabubnagar

బిఆర్ఎస్ 1 నామినేషన్ లు దాఖలు అయ్యాయి. అలాగే భూత్పూర్ మునిసిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా అందులో గురువారం స్వతంత్ర అభ్యర్థి కేవలం ఒకే ఒక నామినేషన్ దాఖలు అయింది.

# మున్సిపాలిటీ లో మొదలైన నామినేషన్ల పర్వం..!మొదటి రోజు నాలుగు నామినేషన్లు దాఖలు

హుస్నాబాద్ జనవరి 28 ప్రజా దర్బార్:హుస్నాబాద్ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం మొదలైంది మొదటిరోజు హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నాలుగు నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు బైరి శ్రీనివాస్ 13వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా, గోనెల మధుకర్ 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా, దండి లక్ష్మీ 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా ,ఉప్పల రామ్ రెడ్డి 13 వ వార్డు బీఎస్పీ అభ్యర్థిగా తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు.మొదటిరోజు కావడంతో నామినేషన్లు నాలుగే దాఖలు అయినట్లు తెలిపారు అధికారులు భావిస్తున్నారు దీంతో ఒక్కసారిగా హుస్నాబాద్ లో మున్సిపల్ ఎన్నికల వాతావరణం పట్టణంలో నెలకొంది.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్



(ప్రజాదర్బార్/ మహబూబునగర్)సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయేంద్ర బోయి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు సైన్యంలో ఉద్యోగ అవకాశాలు, ఆర్మీర్యాలీ లో రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం తదితర విషయాలను గూర్చి అవగాహన కల్పించారు. ర్యాలీ నిర్వహణకు గల అవకాశాలపై వివిధ ప్రదేశాలను పరిశీలించారు. సమావేశంలో జిల్లా క్రీడలు, యువజన అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేత

జగిత్యాల ప్రతినిధి జనవరి 20 8 (ప్రజాదర్బార్) జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతల్లపల్లి గ్రామానికి చెందిన కంచె శ్రావ్య అనారోగ్యంతో బాధపడుతూన్న నేపథ్యంలో ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం అయిదు లక్షల రూపాయల విలువైన ఎల్వోసి చొప్పదండి శాసన సభ్యులు మేడిపెల్లి సత్యం మంజూరు చేయడం జరిగింది అట్టి ఎల్వోసి పత్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్ బాధితురాలు తండ్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి వినోద్ రెడ్డి గుర్రం అనిల్ పాల్గొన్నారు.

## అప్పుడు వద్దు... ఇప్పుడు ముద్దా..?

షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అనే కంపెనీ పేరు వింటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు జగన్ గుర్తుకు వస్తారు. వైఎస్ఆర్సీపీ హయాంలో ఈ కంపెనీకి ఏపీలో అగ్ర తాంబూలం దక్కింది. పవర్ రంగానికి చెందిన కాంట్రాక్టులు, ట్రాన్స్ ఫార్మర్ల సరఫరా చేసే కాంట్రాక్టులు అన్నీ ఈ కంపెనీకే దక్కేవి. టీడీపీ నేతలు కూడా తీవ్రంగా ఆరోపణలు చేసేవారు. టీడీపీ రాగానే ఆ కంపెనీ అక్రమాలన్నీ బయటకు తీస్తారని అనుకున్నారు. కానీ ఆ కంపెనీకి టీడీపీ ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత లభిస్తోంది. తాజాగా వంద కోట్లకుపైగా స్టాంప్ డ్యూటీని మినహాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ అనుబంధ సంస్థ అయిన సూర్యచక్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు భారీ స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చింది.
ఈ మినహాయింపు మొత్తం రూ. 104.51 కోట్లు. ఈ మేరకు జీవోలు జారీ అయింది. షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ ఇప్పటికే శ్రీసిటీ లో రూ. 3,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టి సోలార్ ప్యానెల్స్ ఫ్యాక్టరీ పెట్టాలనుకుంటోంది.

# వార్డు సభ్యులుగా పోటీచే అభ్యర్థులు వ్యయ పరిమితిపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు పాటించాలి

## - మున్సిపల్ కార్పొరేషన్ రెండవ సాధారణ ఎన్నికలు..2026 లో పోటీ చేసే అభ్యర్థులు వ్యయ పరిమితి పై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు తెలిపిన పరిశీలన అధికారి బి. శ్రీనివాస బాబు




(ప్రజాదర్బార్/ మహబూబునగర్)మునిసిపాలిటీలు/ మునిసిపల్ కార్పొరేషన్ లకు రెండవ సాధారణ ఎన్నికలు - 2026 ప్రకారం ఎన్నికలలో వార్డు సభ్యులుగా పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిమితిపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు పాటించాలని జిల్లా ఎన్నికల పరిశీలన అధికారి బి. శ్రీనివాస బాబు తెలిపారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నిర్వహణకు సంబంధించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలను ఆయన వివరించారు. నామినేషన్ వేయడానికి ముందు ఎన్నికల ప్రచార ఖర్చు నిర్వహించుటకు ప్రత్యేక బ్యాంకు ఖాతాను ఏదైనా బ్యాంకు నుండి తెరవాల్సి ఉంటుంది. పోటీ చేయు అభ్యర్థి ప్రచారం కోసం చేయు ప్రతి ఖర్చు కూడా బ్యాంక్ అకౌంట్ నుండి విత్ డ్రా చేసి నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.(లేదా అభ్యర్థి ఎన్నికల ఏజెంట్ జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసినట్లయితే దాని నుండి విడ్రా చేసి ఖర్చు చేయాలి. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారికి ఇచ్చిన రోజువారి ఖర్చుల ఖాతాల నిర్వహణ రిజిస్టర్ లో రోజువారి ప్రచార వేయు ఖర్చులు నమోదు చేయాలి.మున్సిపల్ కార్పొరేషన్ లో వార్డు సభ్యులుగా పోటీ చేయు అభ్యర్థి వారి ప్రచార నిమిత్తం గరిష్టంగా 1,50,000/.. రూపాయల వరకు అలాగే మున్సిపాలిటీలో వార్డ్ మెంబర్ గా పోటీ చేయు అభ్యర్థి గరిష్టంగా 1,00,000/.. రూపాయల వరకు ఖర్చు చేయవచ్చు.రోజువారి ఖర్చు నమోదు పుస్తకాలను సమగ్రంగా నిర్వహించాలి. ఎన్నికల వ్యయ లెక్కల కోసం జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చిన నోటిఫైడ్ రేటు పట్టికను ఉపయోగించాలి.సభలు, వాహనాలు, ఇతర ప్రచార కార్యక్రమాల కోసం సంబంధిత (మునిసిపల్ కమిషనర్) నుండి అనుమతులు పొందాలి.ఖర్చు చేయు సమయంలో ఖర్చులకు సంబంధించిన ఓచర్లు, బిల్లులు తీసుకోవాలి. అలాగే వాటిని రిజిస్టర్ల తనిఖీ సమయంలో అధికారులకు చూయించాలి. ఎన్నికల ప్రచార ఖర్చులకోసం ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే అన్ని లావాదేవీలు నిర్వహించాలి. ఎన్నికల ఖర్చులన్నింటినీ అభ్యర్థి ఎన్నికల ప్రయోజనం కోసం తెరిచిన బ్యాంకు ఖాతా నుండి క్రాస్డ్ అకౌంట్ పేయి చెక్ ద్వారా చెల్లించాలి. అయితే అభ్యర్థులు ఏదైనా వ్యక్తి/సంస్థకు, ఏదైనా ఖర్చు వస్తువుకు చెల్లించాల్సిన మొత్తం ఎన్నికల మొత్తం ప్రక్రియలో 20వేల రూపాయలకు మించకపోతే అలాంటి ఖర్చును ఎన్నికల ప్రయోజనం కోసం తెచ్చిన బ్యాంకు ఖాతా నుండి ఉపసంహరించుకోవడం ద్వారా నగదు రూపంలో చేయవచ్చు. మిగతా అన్ని చెల్లింపులు ఆ బ్యాంకు ఖాతా నుండి అకౌంట్ పే చెక్కు లేదా డ్రాఫ్ట్ లేదా ఖాతా బదిలీ ద్వారా చేయాలి. పారదర్శకత, జాబుదారీతనం దృష్ట్యా అభ్యర్థులు ఎన్నికల ప్రక్రియలో ఒకే వ్యక్తి లేదా సంస్థ నుండి 20వేల రూపాయల కంటే ఎక్కువ విరాళం లేదా రుణాన్ని నగదు రూపంలో స్వీకరించరాదు. ఒకవేళ 20వేల రూపాయల కంటే ఎక్కువ ఉన్న అన్ని విరాళాలు/ రుణాలను అభ్యర్థి ఖాతా చెల్లింపు గారు చెక్కు లేదా డ్రాఫ్ట్ లేదా ఖాతా వదిలి ద్వారా స్వీకరించాలి. అభ్యర్థులు అలాంటి వ్యక్తి/సంస్థల పూర్తి వివరాలకు సంబంధించిన సమాచారాన్ని రికార్డు చేయాలి. వీటిని సంబంధిత నిర్దేశిత నమూనాలో రోజువారి ఎన్నికల ఖర్చు ఖాతాలో నిలువు వరుసలలో పేర్కొనాలి. తనిఖీ సమయంలో, అభ్యర్థి అతని ఏజెంట్ లేదా పార్టీ కార్యకర్త లేదా పోస్టర్లు లేదా ఎన్నికల సామాగ్రిని తీసుకు వెళుతున్న ఏదైనా వాహనంలో 50వేల రూపాయల కంటే ఎక్కువ నగదు లేదా పదివేల కంటే ఎక్కువ విలువైన మద్యం, ఆయుధాలు లేదా బహుమతి వస్తువులు లేదా ఎన్నికల ప్రేరణగా ఉపయోగించబడే ఏదైనా ఇతర అక్రమ వస్తువులు దొరికితే వాటిని స్వాధీనం చేసుకుంటారు. ఎన్నికల కాలంలో నిర్ణీత మూడు దఫాల ఖర్చుల రిజిస్టర్ లతో పరిశీలనకు హాజరు రావలసి ఉంటుంది. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజులలోపు ఎన్నికలలో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి విధిగా తాము నిర్వహించిన ఎన్నికల ఖర్చుల వివరాలను సంబంధించిన మున్సిపల్ కమిషనర్లకు సమర్పించాలి. లేనిచో మున్సిపల్ చట్ట ప్రకారం/ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోబడతాయి. గురువారం (28.01.2026) నాడు రెవెన్యూ అదనపు కలెక్టర్ సమక్షంలో ఎఫ్.ఎస్.టి లు/ఎస్ ఎస్ టి లు/సహాయ వేయ పరిశీలన అధికారులు/గణాంక బృందానికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి, వేయ మానిటరింగ్ ఆధ్వర్యంలో అన్ని సూచనలు జారీ చేశారు.

# టి జి ఐ పాస్ అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి : కలెక్టర్ విజయేంద్ర బోయి

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ టీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. టీ ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ఇద్దరికీ ట్రాన్స్ పోర్ట్ సెక్టార్ కింద రెండు ట్రాక్టర్లు, షెడ్యూల్ తెగలవారికి ముగ్గురికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్లు, ఇద్దరికీ గూడ్స్ వాహనాలకు, పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. కలెక్టర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లలో కనీస సదుపాయాలు సంబంధించి చిన్న చిన్న పనులు ఉంటే చేయాలని టి.జి.ఐ.ఐ.సి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఎం. యాదయ్య, టీ.జీ.ఐ.ఐ.సి.టి డీ.జెడ్ ఎం వివి సుబ్బారావు, జిల్లా రవాణాశాఖ అధికారి రఘు కుమార్, పర్యావరణ ఇంజనీర్ సురేష్, సంబంధిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# ఎన్నికల నేపథ్యంలో పాత నేరస్తుల బైండోవర్

శామీర్ పేట,జనవరి28(ప్రజాదర్బార్):మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్గిరి డిసిపి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్లో పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, పలు కేసులలో నేరస్తులుగా ఉన్న వారితో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ఎన్నికలలో ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. అనంతరం కొంతమంది రౌడీషీటర్లను బైండోవర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి, శామీర్ పేట శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

